బాధిత యువకుడికి ఆర్థిక సహాయం

బాధితుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

సుభాష్‌నగర్ / ఖిలీల్‌వాడి, జూలై 20 : నగరంలోని గాజులిపేట్‌కు చెందిన వెంకటసాయి పౌరోహిత్యం చేస్తూ తండ్రికి చేదోడుగా ఉండేవాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటసాయి వెన్నుముక దెబ్బతిని లేవలేని పరిస్థితి నెలకొన్నది. వైద్యఖర్చుల కోసం బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు రూ.60 వేలు బాధితుడికి శనివారం అందజేశారు. బ్రాహ్మణ కులస్తుల సహకారంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు అధ్యక్షుడు కిరణ్‌కుమార్ దేశ్‌ముఖ్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రొట్టె సురేశ్, కోశాధికారి పొల్కాల్ రమేశ్, మేడిచర్ల శ్రీనాథ్, మల్లికార్జున్, లక్ష్మీనారాయణ భరద్వాజ్ తదితరులు సహకరించారని తెలిపారు.

కల్తీ కల్లు విక్రయాన్ని అరికట్టాలి

ఖిలీల్‌వాడి, జూలై 20 : కల్తీ కల్లు విక్రయాని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ ఎదుట సీపీఐ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. నగరంలోని మూడు కల్లు డిపోల్లో గీత కార్మికులను సిట్టింగ్ జీతం పేరుతో పక్కన పెట్టి, చెట్ల నుంచి కల్లు తీయకుండా... కేవలం నీళ్లలో ఆల్ప్రాజోలం, ఇతర మత్తు పదార్థాలను కలిపి కాంట్రాక్టర్లు కల్తీ కల్లు తయారు చేస్తున్నారని ఆరోపించారు. కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిశోధక విద్యార్థి రమేశ్‌కు డాక్టరేట్

డిచ్‌పల్లి, జూలై 20 : టీయూలోని సోషల్ డిపార్ట్‌మెంట్ పరిశోధక విద్యార్థి రమేశ్ 'ఉత్తర తెలంగాణలో సంగరా (మోతి) కమ్యూనిటీలో మారుతున్న జీవనోపాధి పరిస్థితులపై అధ్యయనం' అంశంపై పరిశోధన చేసి, డాక్టరేట్‌ను అందుకున్నారు. తన పరిశోధ గ్రంథాన్ని డాక్టర్ రాజేశ్వరి గైడ్ ఆధ్వర్యంలో శనివారం సమర్పించారు. అంబేద్కర్ యూనివర్సిటీ హెచ్‌వోడీ వెంకటరమణ ఎస్ఆర్‌గా వ్యవహరించి పలు ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో సోషల్ విభాగం అధ్యాపకులు వీరభద్రం, విజయ్‌కుమార్ శర్మ, అంజయ్య, యాదాద్రి, నర్సయ్య, రమాదేవి, డాక్టరేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సంతోష్‌గౌడ్, వంగ రాహుల్‌కుమార్, నరేందర్‌రెడ్డి, సత్యం పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' పరిశీలించిన సీడ్స్ చైర్మన్

వేల్పూర్, జూలై 20 : మండలంలోని పచ్చలనడ్కుడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి శనివారం పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించి, రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

మున్సిపల్ ఎదుట బీడీ కార్మికుల ధర్నా

ఆర్మూర్ టౌన్, జూలై 20: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికుల జీవన భృతి పెంచుతామని హామీ ఇచ్చిందని అమలుచేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులతోపాటు బీడీ కంపెనీల్లో పనిచేసే వారం దరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో వారికిచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. అనంతరం కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు సీఐటీయూ కార్యాలయం నుంచి మున్సిపల్ వరకు ర్యాలీ నిర్వహించగా..ఐఎఫ్‌టీయూ నాయకులు అరవింద్, శ్రీనివాస్, నజీర్, పద్మ, సునీత, లక్ష్మి, మమత, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ ప్రతిపాదన సరికాదు'

భీమ్‌గల్, జూలై 20: అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా మార్చి మూడో తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరికాదని, విరమించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించడం లేదని, 1, 2, 3 తరగతులను అంగన్‌వాడీలకు అప్పగించడం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని పేర్కొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Byagari Chinna Rajanna S/o Byagari Malkanna, Age 49 Yrs, Occ: Business, R/o H.No.1-36/14, Velmal (V) Nandipet, (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Byagari Soundharya W/o Byagari Chinna Rajanna. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.7, bearing Sy No. 696/ ఉ/1 admeasuring area (238.00) Sq. Yds, or (198.99) Sq.Mtrs situated at Velmal Village, Nandipet Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Velmal, Regn.Sub.Dist Armoor and Regn.Dist Nizamabad

Bounded as below: North: Plot No .(6),South: Plot No.(8),East: Land of Ailee Narsing,West:24'-0" Wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

ఏవోకు ఫిర్యాదు చేయండి..

ఎడపల్లి, జూలై 20: రుణమాఫీ విషయంలో ఏమైన సమస్యలు ఉంటే నేరుగా ఏవోకు ఫిర్యాదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ సూచించారు. శనివారం ఆయన మండల కేందంలోని రైతు వేదికలో రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ అందిందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రుణమాఫీ పొందిన రైతుల ఇంటింటికీ వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో సిద్ధిరామేశ్వర్, రైతులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఊర పండుగ

ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు

ఊరేగింపులో నైవేద్యాలతో కూడిన రథం

బోధన్, జూలై 20: బోధన్ పట్టణంలో శనివారం ఊర పండుగ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుజామువరకు కొనసాగిన ఊర పండుగ క్రతువులు... శనివారం సాయం త్రం వరకు కొనసాగాయి. గ్రామ దేవతలను శాంతింపజేసేందుకు పట్టణ ప్రజలు నైవేద్యాలను సమర్పించారు. నడి ఊరుగా పిలుచుకునే పాత బోధన్‌లోని గ్రామ చావిడి వద్ద ముడుపు విప్పిన తర్వాత ఊరేగింపు ప్రారంభమైంది. ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.వర్షంలో తడుస్తూనే గ్రామ పెద్దలు, వివిధ కులాలకు చెందినవారు ఊరేగింపులో పాల్గొన్నారు. మహాలక్ష్మి ఆలయం ప్రాంగణంలో ఊరపండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో లక్ష్మమ్మకు నైవేద్యాలు సమర్పించడం, గావు పట్టడం ముగిసిన తర్వాత.. ప్రజలు ఇండ్లకు తిరుగుముఖం పట్టారు. ఊర పండుగ ఏర్పాట్లు, పర్యవేక్షణలో బోధన్ బీడీసీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి యాదవ్,

పోతరాజుల విన్యాసాలు

కమిటీ ప్రధాన కార్యదర్శి సూరి, కోశాధికారి కొండ్ర వెంకటి, ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్‌రెడ్డి, రుద్ర సత్యనారాయణ, బీర్కూర్ బుజ్జి, వివిధ కులసంఘాల పెద్దలు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం..

మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

- ఆందోళన చెందవద్దు
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట, జూలై 20: వ్యవసాయ భూమి ఉండి వివిధ బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రఘుపతి రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లక్ష రూపాయల వరకు విడుదల చేసిన రుణమాఫీ జాబితాలో పేరు లేకపోతే ఆందోళన చెందవద్దని,నోడల్ ఆఫీసర్ కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు మాఫీ చేయాలని ఇప్పటికే బ్యాంకు అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. విండో కార్యదర్శులు, చైర్మన్లు సొసైటీల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారి నుంచి రికవరీ చేసే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 82 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఆర్డీవో రాజేందర్‌కుమార్, పీఆర్ డిప్యూటీ ఈఈ రాజయ్య, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో నాగనాథ్. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్, కుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, కిషన్‌రావు, బాల్‌రాజ్‌గౌడ్, భగవాన్, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

బోధన్ రూరల్, జూలై 20: బోధన్ మండలంలోని పెంటకుర్దు గ్రామంలో అలీమ్ ఫౌండేషన్ (హైదరాబాద్),త నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ తర్వాత స్కూల్ దుస్తులను కుట్టే బాధ్యతలను అప్పజెప్పుతామన్నారు. కుట్టుమిషన్ శిక్షణ కోసం సొంత భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

ఆషాఢమాస పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని న్యాల్‌కల్‌రోడ్‌లో ఉన్న మఠం లలితాదేవి ఆశ్రమంలో 21 రకాల కూరగాయలతో లలితాదేవిని శాకంబరిగా అలంకరించారు. వేద పండితుడు వేలేటి రాజేందర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. అనంతరం అన్నదానం చేశారు.

– సుభాష్‌నగర్, జూలై 20

మధ్యాహ్న భోజనం పరిశీలన

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి, డీఎల్పీవో శ్రీనివాస్

ధర్పల్లి, జూలై 20 : మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీలను మండల ప్రత్యేకాధికారి, నిజామాబాద్ డీఎల్పీవో శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు మెనూ ప్రకారం అందజేయాలని సూచించారు. భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో బాలకృష్ణ, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి సంతోషిని, పంచాయతీ కార్యదర్శి సైపుద్దీన్, ప్రిన్సిపాల్ రాజేందర్ సాహెబ్ ఉన్నారు.

భూ సమస్యలను పదిరోజుల్లో పరిష్కరించాలి

నవీపేట, జూలై 20: భూసమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను వచ్చే పదిరోజుల్లో పూర్తిచేయాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్‌కుమార్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన నవీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో పెండింగ్‌లో ఉన్న 126 దరఖాస్తులను ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని సూచించారు.

'అమ్మమాట-అంగన్‌వాడీ బాట'

డిచ్‌పల్లి/ మోర్తాడ్/ ఏర్గట్ల, జూలై 20 : జిల్లాలోని పలు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ చిన్నారులతో ర్యాలీలు తీయించారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం (బీ) గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం (78)లో న్విహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిచ్‌పల్లి సీడీపీవో స్వర్ణలత, డిచ్‌పల్లి థర్డ్ సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీప్రియ హాజరై చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఘన్‌పూర్, ముల్లంగి(బీ) గ్రామాల్లో సీడీపీవో స్వర్ణలత హాజరై మాట్లాడారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూ ర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమాన్నిఅంగన్‌వాడీ టీచర్ సరిత నిర్వహించారు. ఏర్గట్ల మండలంలోని తొర్తి, బట్టాపూర్, తడ్‌పాకల్, తాళ్లరాంపూర్, దోంచంద, గుమిర్యాల్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు.

ఘనంగా బీవోబీ వ్యవస్థాపక దినోత్సవం

సిరికొండ, జూలై 20 : మండల కేంద్రంతోపాటు కొండాపూర్‌లో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడాలో 117వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సిరికొండ, తూంపల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా బ్రాంచ్‌ల మేనేజర్లు మల్లేశ్, జయప్రకాశ్ మాట్లాడుతూ.. రైతులు, వినియోగదారులకు బీవోబీ నాణ్యమైన సేవలందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది కమల్, నవీన్, శ్రావణ్, నరేందర్, రవి, ప్రణయ్, అల్లెపు నరేశ్, సుధాకర్, నరేశ్, కొండాపూర్ మాజీ సర్పంచ్ రమేశ్, సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, నూనె రవీందర్ పాల్గొన్నారు.

కొండాపూర్ బ్రాంచ్‌లో వ్యవస్థాపన దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

ఇంటింటికీ మొక్కల పంపిణీ

ఎడపల్లి, జూలై 20: వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలను శనివారం అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరారు. మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

రెంజల్, జూలై 20: మండలంలోని కునేపల్లి జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, వ్యాస్, సాయికుమార్, సుధాకర్, విజయ, భూమేశ్, దేవాదాసం, పద్మ, సురేశ్ కుమార్‌ను వీడీసీ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. వీడీసీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో గౌసొద్దీన్, మాజీ సర్పంచ్ విజయ, విద్యాశాఖ నోడల్ అధికారి ఆంజనేయులు, హెచ్ఎంలు అనురాధ, వసంతలక్ష్మి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్

ఖిలీల్‌వాడి, జూలై 20 : వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజావాణి' నిర్వహిస్తున్నట్లు సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం టీజీఎన్‌పీడీసీఎల్ సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో సర్కిల్ ఆఫీస్, డివిజన్, ఈఆర్వో, సబ్‌డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. డివిజన్, ఈఆర్వో, సబ్‌డివిజన్ సెక్షన్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు, సర్కిల్ ఆఫీస్‌లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

24న తపాలా శాఖ ఆధ్వర్యంలో అవగాహన

ఖిలీల్‌వాడి, జూలై 20 : గ్రామీణ తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 24న జీవిత బీమా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తపాల శాఖ సూపరిటెండెంట్ జనార్దన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించేవారికి జీవిత బీమా కోసం తక్కువ ప్రీమియం, ఎక్కువ లాభంతో పాలసీని తీసుకువచ్చారని పేర్కొన్నారు. 19 నుంచి 55 సంవత్సరాల వారు అర్హులని, రూ. 10 లక్షల ప్రీమియం పొందవచ్చని తెలిపారు. పాలసీ తీసుకొని మధ్యలో ఆపేసిన వారు తిరిగి పునరుద్ధరణ చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం

రుద్రూర్/ ఏర్గట్ల/ బోధన్ రూరల్, జూలై 20 : రైతురుణమాఫీపై హర్షం వ్యక్తంచేస్తూ ఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రుద్రూర్ మండలంలోని చిక్కడ్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. సాలూరా మండలంలోని ఖాజాపూర్‌లో, బోధన్ మండలంలోని పెంటకుర్దూలో క్షీరాభిషేకం చేశారు. సంబురాల్లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నాయకులు తాహెర్‌బిన్ హందాన్, గంగాశంకర్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు కోట్లలో టోకరా.. పరారీ

- బ్యాంకు మేనేజర్ కోసం ముమ్మర గాలింపు
- మోసంలో భార్య పాత్ర ఉన్నట్లు అనుమానం
- హైదరాబాద్‌కు తరలిన పోలీసు బృందం

వినాయక్‌నగర్, జూలై 20 : జిల్లాకేంద్రంలోని యూనియన్ బ్యాంక్ శివాజీనగర్ బ్రాంచ్ మేనేజర్ అజయ్ ఖాతాదారులను బురిడీ కొట్టించి, వారి ఖాతాల్లో నుంచి సుమారు రూ. 3.25 కోట్లు కాజేసి పరారయ్యాడు. తమకు జరిగిన మోసంపై పలువురు బాధితులు బ్యాంకు మేనేజర్‌పై నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరికొంత మంది పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. సీపీ ఆదేశాల మేరకు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట రెడ్డి పర్యవేక్షణలో నగర సీఐ నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బ్యాంకు మేనేజర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మోసంలో బ్యాంకు మేనేజర్ భార్య ప్రమేయం సైతం ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఆమె కేంద్ర ప్రభుత్వ శాఖ (ఐటీ)విభాగం – నిజామాబాద్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాజేసిన సొమ్మును కొంత మొతాన్ని అతడి భార్య ఖాతాలోకి మార్చినట్లుగా పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలు ఇద్దరు పరారీలో ఉండడంతో పోలీసులు వారికోసం గాలిస్తున్నారు. నిందితుడికి హైదరాబాద్‌లో ఇల్లు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడికి తరలివెళ్లారు.

సంక్షిప్తంగా..

- **నేడు గురుపౌర్ణిమ -** సుభాష్‌నగర్/శక్కర్‌నగర్/ బోధన్, జూలై 20 : గురుపౌర్ణమి సందర్భంగా జిల్లాలో వివిధ పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉన్న గీతాభవనంలో గీతా యజ్ఞం, శివాజీనగర్‌లోని కృష్ణమందిరంలో సామూహిక గీతాపారాయణం ఆర్మూర్‌రోడ్ గీతా మందిరంలో విష్ణుసహస్రనామ పారాయణం, మాధవ్‌నగర్, హమల్‌వాడి, ముబారక్‌నగర్ సాయి మందిరాల్లో ప్రత్యేకపూజల కోసం ఏర్పాట్లు చేశారు. బోధన్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రావు కులకర్ణి, కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం హారతి, అన్న ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని రామాలయంలో పత్రీజీ జన్మస్థల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'గురుపౌర్ణమి మహోత్సవం' ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.
- **టీయూలో ముందస్తు గురుపౌర్ణమి వేడుకలు-** డిచ్‌పల్లి, జూలై 20 : టీయూలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో విద్యార్థులు కృతజ్ఞతపూర్వకంగా శనివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ప్రొఫెసర్లకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆటపాటలతో అలరించారు. ప్రొఫెసర్లు ఆంజనేయులు, అపర్ణ, కైసర్ మహ్మద్, రాజేశ్వరి, కిరణ్మయిలను సన్మానించారు.
- **ముదిరాజ్‌లను బీసీ(ఏ)లోకి చేర్చాలి -** కోటగిరి/ పొతంగల్, జూలై 20 : తమను బీసీ –డీ నుంచి బీసీ –ఏలోకి మార్చాలని ముదిరాజ్ కులస్తులు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోటగిరి, పొతంగల్ తహసీల్ కార్యాలయాల ఎదుట శనివారం నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సునీతకు అందజేశారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు.
- **ఇంటి ఎదుట నీరు నిలవడంతో ఆర్టీవోకు ఫిర్యాదు -** చందూర్, జూలై 20 : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలకేంద్రానికి చెందిన తబ్రెస్ ఇంటి ఎదుట వర్షపు నీరు నిలిచింది. సమస్యను చందూర్ పంచాయతీ కార్యదర్శికి విన్నవించగా.. స్పందించకపోవడంతో బోధన్ ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది. చందూర్ గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో తారాచంద్ స్పందించి, నీరు ఆగేందుకు కారణాలను తెలుసుకొని, సమస్యను పరిష్కరించారు.
- **పాతంగల్‌లో గ్రామసభ -** పొతంగల్, జూలై 20 : మండలకేంద్రంలో గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో మారుతి అధ్యక్షతన గ్రామసభను శనివారం నిర్వహహించారు. ఆదాయ, వ్యయాలు, శానిటేషన్, తాగునీటి సమస్య తదితర అంశాలపై చర్చించారు. బదిలీపై వెళ్తున్న ఎంపీవో మారుతి, బిల్ కలెక్టర్ సిద్ధరాణిని గ్రామస్తులు సన్మానించారు.
- **మానవత్వం చాటిన 'ఇందూరు యువత' -** ఖిలీల్‌వాడి, జూలై 20 : నగరంలోని గంజ్ ప్రాంతంలో 50 ఏండ్ల అనాథ వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎడమకాలికి గాయమై ఇన్ఫెక్షన్‌తో కదలలేని స్థితిలో ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వృద్ధుడిని 108 అంబులెన్స్ ద్వారా జిల్లా దవాఖానకు తరలించారు. వారిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, కార్యదర్శి జయదేవ్ పాల్గొన్నారు.
- **ఘనంగా దాశరథి కృష్ణమాచార్య జయంతి -** సుభాష్‌నగర్, జూలై 20 : జిల్లాకేంద్రంలో శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య జయంతిని శనివారం నిర్వహించారు. తెలుగు సాహిత్యానికి దాశరథి కృష్ణమాచార్యులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేర్ల దయానంద్, ప్రకాశ్‌గౌడ్, వినోద్‌కుమార్, రాపెల్లి శ్రీనివాస్, రాజాబాబు, ప్రవీణ్ కుమార్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.
- **కళాశాలల్లో నీటి సౌకర్యం కల్పించాలి -** ధర్పల్లి, జూలై 20 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నీటి సౌకర్యం కల్పించాలని తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన ఆధ్వర్